بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 02.02.2024 (Telugu)**

## ఉహద్ యుద్ధ పరిస్థితులు, సంఘటనల ప్రస్తావన
## మూడవ ప్రపంచ యుద్ధం తప్పి పోవుటకు దుఆ చేయాలని దుఆ కొరకు పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 02.02.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ.
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ. اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ. الرَّحۡمٰنِ الرَّحِيۡمِ. مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ. اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ. اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ. صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఉహద్ యుద్ధ సంఘటనలలో అనుచరుల త్యాగాలు, మహా ప్రవక్త స.అ.స.తో వారి ప్రేమపూర్వక ఉదాహరణలను నేను ప్రస్తావించితిని. వీరిలో హజ్రత్ అలీ (రజి) వీరత్వ సంఘటనల ప్రస్తావన లభిస్తుంది. కథనములో ఇట్లు గలదు. ఉహద్ యుద్ధం సందర్భంన హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి)ను హత్య చేసి తాను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేశానని ఇబ్నె ఖమిఅ భావించెను. అప్పుడు నేను ముహమ్మద్ (స.అ.స.) ను హత్య చేశానని అతడు ఖురైష్‌కు చెప్పెను.

హజ్రత్ ముస్అబ్ (రజి) అమరులైన తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పతాకంను హజ్రత్ అలీ (రజి)కు అప్పగించారు. వారు (రజి) ఒకరి తర్వాత మరొక అవిశ్వాసుల పతాకంను పట్టుకున్న వ్యక్తిని హత్య చేశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు హజ్రత్ అలీ (రజి) అవిశ్వాసులైన అమర్ బిన్ అబ్దుల్లాహ్ జమ్‌హీ, షైబ బిన్ మాలిక్‌ను హత్య చేశారు. హజ్రత్ అలీ (రజి) గురించి జిబ్రాయీల్ (అ) ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నిశ్చయంగా వీరు దయార్ద్రులు. బదులుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అవును! అలీ నాలోని వాడు, నేను అలీ నుండి ఉన్నాను. అప్పుడు జిబ్రాయీల్ (అల) ఇట్లనిరి. నేను మీరిద్దరి నుండి ఉన్నాను. ఈ విషయంను షీఅ మిత్రులు చాలా ఎక్కువగా చేసి చూపుతారు.

హజ్రత్ అలీ (రజి) ఇట్లనిరి. ఉహద్ యుద్ధంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరి నుండి ప్రజలు దూరమైనప్పుడు నేను అమరుల శవాలలో చూడడం మొదలు పెట్టగా వారిలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పొందలేదు. అప్పుడు నేనిట్లన్నాను. అల్లాహ్ ప్రమాణంగా! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పారిపోయే వ్యక్తి కాదు. అలాగే నేను వారి స.అ.స.ను అమరులలో సైతం పొందలేదు. కాని అల్లాహ్ మాతో అసంతృప్తి చెందాడు. కావున తన ప్రవక్తను లేపుకున్నాడు. కావున యుద్ధం చేస్తూ నేను మరణించడమే నాకు మంచిది. హజ్రత్ అలీ (రజి) ఇట్లనిరి. అనంతరం నేను నా ఖడ్గంను మధ్య నుండి విరగ్గొట్టి, అవిశ్వాసులపై దాడి చేశాను. వారు అటు ఇటు చెల్లాచెదురైనారు.

అప్పుడు వారి మధ్యలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నట్లు చూశాను.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ అలీ (రజి) ఉహద్ నుండి తిరిగి వచ్చిన తర్వాత హజ్రత్ ఫాతిమా (రజి) కు కడగాడానికి తమ ఖడ్గమిచ్చి ఇట్లనిరి. నేడు ఈ ఖడ్గం చాలా పని చేసింది. ఈ విషయంను విని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అలీ! నీ ఖడ్గం మాత్రమే పని చేయలేదు. అనంతరం వారు స.అ.స. ఆరుగురు, ఏడుగురు అనుచరుల పేర్లు చెప్తూ వారి ఖడ్గాలు కూడ మహిమలను చూపించాయని అన్నారు.

సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకంలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) హజ్రత్ అబూ తల్హా అన్సారి (రజి) గురించి ఇట్లు వ్రాశారు. బాణాలను విసురుతు వారు మూడు విల్లులను విరగ్గొట్టారు. శత్రువుల బాణాలకు ఎదురుగా వీరునిగా నిలబడి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శరీరంను తమ ఢాలుతో రక్షించారు.

హజ్రత్ సాద్ బిన్ వఖ్ఖాస్ (రజి) కు స్వయంగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బాణాలు అందిస్తుండిరి. కావున హజ్రత్ సాద్ (రజి) ఆ బాణాలను వీరోచితంగా శత్రువులపై విసిరేవారు. ఒకసారి హజ్రత్ సాద్ (రజి)తో వారు స.అ.స. ఇట్లనిరి. నా తల్లిదండ్రులు త్యాగమగుదురు గాక! బాణాలను విసురుము. హజ్రత్ సాద్ (రజి) తమ జీవితంలో చివరి వరకు ఈ పదాలను ఎంతో గర్వంతో చెప్పుకునేవారు.

అబూదుజానా (రజి) చాలా సమయం వరకు వారి స.అ.స. శరీరంను తమ శరీరంతో రక్షించారు. వచ్చే ప్రతి బాణం లేదా రాయిని తమ శరీరంకు తగిలించుకునేవారు. తద్వారా వారి (రజి) శరీరం బాణాలతో తీవ్రంగా గాయాల పాలైంది.

ఇలాగే హజ్రత్ సహల్ బిన్ హనీఫ్ (రజి) ఉన్నారు. వీరు కూడ గొప్ప అనుచరులలో ఒకరు. వీరు ఉహద్ రోజున చాలా నిలకడను ప్రదర్శించారు. ఆ రోజున వారు మరణించుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేశారు. వారప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందట గట్టి ఢాలుగా నిలబడిరి.

ఇలాగే హజ్రత్ ఉమ్మె అమ్మారహ్ (రజి) ప్రస్తావన లభిస్తుంది. వారు కూడ వీర సాహసాలను ప్రదర్శించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి గురించి ఇట్లనిరి. ఉహద్ రోజున కుడి వైపు ఎడమ వైపు ఎటు చూసినా నేను ఆమెనే చూస్తుంటిని. ఆమె నా రక్షణ కొరకు శత్రువులతో పొరాడుతుండిరి.

యుద్ధంలో అబూ సుఫ్యాన్‌తో జరిగిన సంభాషణతో పాటు ఖురైష్ ఎలా తిరిగి వెళ్లిపోయారో ప్రస్తావన లభిస్తుంది.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గాయాలపాలై, స్పృహ కోల్పోయిన తర్వాతి సంఘటనను తెలుపుతు ఇట్లనిరి. కొంత సమయం తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్పృహలోకి వచ్చిరి. అనుచరులు నలు వైపుల వ్యక్తులను పంపించారు. కావున ముస్లింలు మరల గుమికూడిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తీసుకొని పర్వత నీడలో ఆశ్రయం పొందిరి. పర్వత నీడలో

మిగిలిన సైన్యం ఉండగా అబూసుఫ్యాన్ చాలా గట్టిగా ఇట్లు అరిచెను. మేము ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేశాము. అబూసుఫ్యాన్ ఈ మాటలకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి సమాధానమివ్వలేదు. ఇస్లామీయ సైన్యం నుండి ఈ మాటకు ఎలాంటి సమాధానం రానప్పుడు తన అభిప్రాయం నిజమేనని అబూసుఫ్యాన్ భావించెను. అనంతరం మేము అబూబక్ర్ (రజి), ఉమర్ (రజి)ను కూడ హత్య చేశామని అతడు ప్రకటించెను. ఇస్లాం వ్యవస్థాపకునితో పాటు అతని కుడి ఎడమ వ్యక్తులను కూడ హత్య చేశామని అవిశ్వాసులకు నమ్మకం కలిగెను. అప్పుడు అబూసుఫ్యాన్, అతని స్నేహితులు ఆనందంతో నినాదాలు చేసిరి. మన గౌరవనీయ హుబుల్ విగ్రహం అద్భుతం, అది నేడు ఇస్లాంను అంతం చేసెను.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు తెలిపిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన మరణం, అబూబక్ర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి) మరణ ప్రకటన విని గాయాలపాలైన ముస్లింలపై మరల అవిశ్వాసుల సైన్యం దాడి చేసినచో ఈ కొద్ది మంది ముస్లింలు వారి చేతులలో అమరులైతారనే ఆలోచనతో మౌనం పాటించిరి. కాని ఇప్పుడు ఏకేశ్వరుడైన అల్లాహ్ గౌరవ ప్రశ్న తలెత్తెను, అన్యారాధ నినాదం మైదానంలో చేయబడినప్పుడు వారి స.అ.స. ఆత్మకు బాధ కలిగింది. వారెంతో ఉద్రేకంతో అనుచరుల వైపు చూసి ఇట్లనిరి. మీరు సమాధానమెందెకు ఇవ్వడం లేదు? అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త స.అ.స.! మేము సమాధానం ఏమివ్వాలి? వారు స.అ.స. ఇట్లనిరి. చెప్పండి. హుబుల్ గొప్పదని మీరు అబద్ధమాడుతున్నారు. మీరు నినదిస్తున్నది అసత్యం. ఏకేశ్వరుడైన అల్లాహ్‌యే వైభవోపే తుడు. గొప్పవాడు. ఇలా తాము బ్రతికే ఉన్నామనే సమాచారం శత్రువులకు అందించిరి. ఈ సాహసోపే తమైన, వీరత్వంతో కూడిన సమాధానం అవిశ్వాసులపై ఎంతటి గట్టి ప్రభావం చూపెననగా వారి ఆశలన్ని మట్టిలో కలిసిపోయినవి, గాయాలపాలై ఉన్న కొద్ది మంది ముస్లింలపై మరల దాడి చేసి వారిని హత్య చేయుట ప్రాపంచిక చట్టాల ప్రకారం సాధ్యమే. కాని వారు మరల దాడి చేయుటకు ధైర్యం చేయలేక పోయారు. వారికందిన విజయంతో సరిపెట్టుకొని ఆనందోత్సాహాలు జరుపుకొంటూ మక్కాకు తిరిగి వెళ్లిపోయిరి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) విభిన్న రీతిలో ఈ సంఘటనను వివిధ సందర్భాలలో ప్రస్తావించారు. వాటిని తర్వాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను అందరి కొరకు దుఆల పిలుపునిస్తుంటాను. పాలస్తీనా సాధారణ పరిస్థితుల కొరకు దుఆలు చేయండి. గాజాలో కాల్పుల విరమణ కొరకు ప్రయత్నాలు జరుగు తున్నాయని వినబడుతుంది. బహుశా ఇజ్రాయిలీ ప్రభుత్వం కూడ ఒప్పుకోవచ్చును. కాని లెబనాన్ సరిహద్దులో యుద్ధం మరల విజృంభించే అవకాశాలు పెరుగుతున్నవి. దాని ప్రభావం వెస్ట్ బ్యాంక్ పాలస్తీనీయులపై కడూ పడును. పశ్చిమ ప్రభుత్వాలలో న్యాయం పేరుకు కూడ లేదు. హింస హద్దులు దాటిందని ఇప్పుడు వారి వ్యాఖ్యాతలు కూడ వ్రాస్తున్నారు. అమెరికా నాయకులు కేవలం తమ ఆర్థిక స్థితిని మెరుగు పరచుకోవడానికే ఈ యుద్ధాలను ప్రేరేపిస్తున్నారు. దీని కారణంగానే వారి ఆదాయం పెరుగుతుంది. ఎందుకనగా వారి ఆయుధాల కారాగారాలు ఎక్కువ ఆయుధాలు తయారు చేస్తున్నాయి. ఇప్పుడు వారి స్వంత విశ్లేషకులు కూడ ఇదే వ్రాస్తున్నారు. అమెరికా తన ఆర్థిక స్థితిని మెరుగుపరచు

కోవడానకే ఈ యుద్ధంను పొడిగిస్తుంది, ప్రపంచంలో అశాంతిని వ్యాపింపజేస్తుంది. వైభవోపేతుడైన దేవుని శిక్ష నుండి వీరు తప్పింకులేరని వీరికి తెలియదు. మొత్తమ్మీద అహ్మదీయులు తమ దుఆలతో, సంప్రదింపులతో వినాశనం నుండి తప్పించుకోవాడినికి తమ వంతు పాత్ర పోషించవలెను. సహాయ చర్యలు చేపట్టే యు.ఎన్. ఏజెన్సీకి అమెరికా, యు.కె మొదలగు వారు తమ సహాయం నిలిపివేశాయని, నిరాకరించాయనే వార్తలు వినిపిస్తున్నాయి. వారి 11 లేదా 12 మంది హమాస్‌తో కలిసిపోయారని, ఇక ముందు ఈ హింస అనగా పాలస్తీనీయులకు సహకరించవద్దని అంటున్నారు. వారిని బలవంతం పెట్టుటకే ఇలా జరుగుతుంది. పశ్చిమ దేశాలు సహాయం నిలిపివేసినచో చమురు ఆస్తులు కలిగి ఉన్న దేశాలు మేము సహాయం చేస్తామని ప్రకటించిన వార్తలు ఎందుకు రావడం లేదు. ఎందుకనగా సహాయం లభించనిచో ఫిబ్రవరి తర్వాత మేము ఎలాంటి సహాయం అందించలేమని యు.ఎన్. ఏజెన్సీ ప్రకటించినది.

సారాంశమేమనగా అల్లాహ్ తఆలా ఈ దేశాలను తమ వంతు పాత్ర పోషించుటకు అనుగ్రహించు గాక! ప్రపంచంలోని అశాంతి అంతమగు గాక! ఇప్పుడు ఈరాన్‌తో కూడ యుద్ధ ప్రమాదం పెరుగుతుంది. ఇలాగే యెమెన్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి. మన ఒక విధేయుడైన అహ్మదీ అక్కడ బందీగా ఉండగా లేదా గృహ నిర్బంధంలో ఉండగా సరియైన చికిత్స లభించనందున మృతి చెందారు. వివరాలు చాలా కష్టంగా లభిస్తాయి. కావున కష్టాలలో చిక్కుకొని ఉన్న వారి కొరకు దుఆ చేయండి. మరిన్ని వివరాలు లభించగా మృతుని జనాజ కూడ చదివింతును.

పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి. తమ రాజకీయ స్వార్థాల కొరకు ఎల్లప్పుడు అహ్మదీయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలాగే కొన్ని తీవ్రవాద సంస్థల నుండి జమాఅత్‌నకు ప్రమాదముంది. ప్రతి చోట జమాఅత్ సభ్యులకు రెట్టింపు ప్రమాదముంటుంది. అనగా ఒకటి పౌరునిగా రెండవది అహ్మదీ అయినందుకు. రబ్వాతో పాటు ఇతర నగరాలలోని అహ్మదీయుల కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారిని రక్షించుగాక! దుష్టుల కుట్రలను వారిపైనే తిప్పికొట్టుగాక! అల్లాహ్ తఆలా ప్రతి దేశంలో అహ్మదీయులను రక్షించుగాక! అల్లాహ్ తఆలాను ఆశ్రయించకుండా మరో మార్గం లేదని ప్రపంచము తెలుసుకొనుగాక! అల్లాహ్ తఆలాను గుర్తించి, అల్లాహ్ తఆలా పంపిన అవతారుణ్ని గుర్తించడంలోనే వారి మనుగడ గలదు. అల్లాహ్ తఆలా ఇందుకు అందరిని అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*